# Official Spokesperson's response to a media query regarding reports of vandalism, defacement and destruction of Buddhist archaeological sites in Pakistan occupied Jammu and Kashmir

June 03, 2020

# పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ,కాశ్మీర్‌లోని పురాతత్వ బౌద్ధ క్షేత్రాల్లో విధ్వంసం, వినాశన చర్యలు మరియు క్షేత్రాల ధ్వంసం వార్తలకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూన్ 03, 2020

**పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ, కాశ్మీర్‌లోని పురాతత్వ బౌద్ధ క్షేత్రాల్లో విధ్వంసం, వినాశన చర్యలు మరియు క్షేత్రాల ధ్వంసం వార్తలకు సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా పేర్కొన్నారు:**

“పాకిస్థాన్ బలవంతంగా, అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగం, “గిల్గిత్-బాల్టిస్థాన్”గా వ్యవహరించే ప్రాంతంలోని అమూల్యమైన భారతీయ బౌద్ధ వారసత్వ సంపదను నాశనం చేయడం, విధ్వంసానికి పాల్పడటం, ధ్వంసం చేయడం వంటి వార్తలపై మా తీవ్ర ఆందోళనను తెలియజేశాం.

పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాల్లోని బౌద్ధ చిహ్నాలను ధ్వంసం చేస్తుండటం, మత మరియు సాంస్కృతిక హక్కులు, స్వాతంత్ర్యాన్ని యథేచ్ఛగా కాలరాస్తుండటమనేది తీవ్ర ఆందోళనకర విషయం. పురాతన నాగరికత మరియు సాంస్కృతిక వారసత్వం పట్ల విద్వేషపూరితమైన ఇలాంటి భయంకరమైన కార్యకలాపాలు కచ్చితంగా ఖండించతగినవి.

ఈ అమూల్యమైన పురాతన వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు, పరిరక్షించేందుకు సదరు ప్రాంతంలోకి మా నిపుణులను తక్షణం అనుమతించాలని కోరాము.

అక్రమంగా ఆక్రమించిన భూభాగాలన్నింటి నుంచి తక్షణం వైదొలగాలని, అక్కడి ప్రజల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక హక్కుల ఉల్లంఘనను నిలిపివేయాలని పాకిస్తాన్‌కు మరోసారి స్పష్టం చేశాం.”

**న్యూఢిల్లీ**
**జూన్ 03, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.